క్లుప్తంగా

పాలకోడు డ్రెయిన్ పూడికతీత



పెదపారుపూడి: మండలంలోని పాలకోడు డ్రెయిన్ పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాలకోడు డ్రెయిన్ ఊయ్యూరు మండలం నుంచి గుడివాడలోని చంద్రయ్య వెళ్లే వరకు సుమారు 8 కిలో మీటర్ల వరకు ప్రొక్లెయిన్ తవ్వకం పనులు దాదాపు పూర్తి చేసి న్నట్లు గుడివాడ డ్రెయినేజీ ఏఈ ప్రసాద్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురికావటంతో రైతులు ఎమ్మెల్యే కైలే దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే డ్రెయినేజీ పూడిక తీత పనులు చేయాలని అధికారుల ఆదేశించించారు. మెయింటెన్స్ నిధులతో డ్రెయినేజీ తవ్వకం పనులు చేశారు. మండలంలోని వెంట్రప్రగడ, వానపాముల, జమిదింటకుర్రు, ఈదులమద్దాలి, పెదపారుపూడి తదితర గ్రామాల రైతులు డ్రెయిన్ తవ్వకం పనులు పూర్తి చేయటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యోగా శిక్షణ కేంద్రం ప్రారంభం

గుడివాడ టౌన్: స్థానిక రాజేంద్రనగర్‌లోని కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పార్కులో మంగళవారం యోగా శిక్షణాకేంద్రాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం దత్తత తీసుకున్న పార్కు అభివృద్ధిలో భాగంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు స్టేడియం ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యం (చంటి) తెలిపారు. అన్ని వయస్సుల వారికి ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇస్తామని, వసతులు ఎన్టీఆర్ స్టేడియం ఏర్పాటు చేస్తుందన్నారు. యోగా గురువు లీలావతి, స్టేడియం కమిటీ సభ్యులు కె. రంగప్రసాద్, కోచ్ మామిళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

పామర్రు: ప్రతి మహిళ ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక స్వాలంబన కార్యక్రమ అధ్యాపకులు డాక్టర్ శీతాల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో «మహిళల ఆర్థిక స్వాలంబన» అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పోషణకు ఏ విధంగా సంపాదన చేసుకోవాలో ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. మహిళలు ఆర్థికస్వాలంబనకోసం కుటీర పరిశ్రమలు, కుట్టు మిషన్లు, అల్లికలు తదితరాలను అలవర్చుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కూనపరెడ్డి చంద్రశేఖర్‌రావు, క్లబ్ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, శిక్షకులు జ్యోతి పాల్గొన్నారు.

దంత వైద్య విభాగం ప్రారంభం

గుడివాడ టౌన్: లయన్స్‌క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో బొమ్ములూరు రోడ్‌లో నిర్వహిస్తున్న లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్‌లో మంగళవారం దంతవైద్య విభాగం ప్రారంభించారు. గుడ్లవల్లేరు లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షుడు గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, లక్ష్మి దంపతులు ఈ శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులకు దంతవైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. దంతవైద్యులు డాక్టర్ గొట్టిపాటి చైతన్యకృష్ణ, డాక్టర్ సోమూరి వెంకట్రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కృష్ణ కిషోర్, పూర్వ అధ్యక్షుడు ఏకే చటర్జీ, కొడాలి వెంకటేశ్వరరావు, దండమూడి సీతారామస్వామి, జయలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి సన్మానం

కైకలూరు: దేశ సేవలో ప్రాణాలకు తెగించి పోరాడిన వీరులకు వందనం సమర్పిస్తున్నామని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. పల్లెవాడ గ్రామంలో నా భూమి- నా దేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటారు. అనంతరం దేశసైన్యంలో పనిచేసిన ఆర్మీ జవాన్లు, కుటుంబ సభ్యులను సన్మానించారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచ్ దుట్టామణి, ఎంపీటీసీ సాధుకొండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు గ్రామాల్లో కొత్త వెలుగులు

ఎమ్మెల్సీ జయమంగళ



కై కలూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో కొల్లేరు గ్రామాలకు కొత్త వెలుగులు వస్తున్నాయని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరు మండలం కొట్బాడ గ్రామ ప్రజలతో గ్రామ సమస్యలపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. రోడ్డు, సమీప డ్రెయిన్ పూడికలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, తాగునీరు, అదే విధంగా ఆలపాడు నుంచి పెంచికలమర్రు మీదుగా కొట్బాడ వరకు రోడ్డు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి గ్రామ పెద్దలు తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కొల్లేరు పరీవాహక గ్రామాల సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ సానుకూలంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.412 కోట్లతో ఉప్పుటేరు ఆధునికీకరించి, కొల్లేరు సరస్సు పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. కొల్లాటి శ్రీనివాసరావు, సైదు రాంబాబు, మైలా నర్సింహులు, భలే పరశురాము, మైళా కొండయ్య, సైదు కామేషపాల్ తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాక రెపరెపలు

- ఉత్సాహంగా స్వాతంత్య్ర వేడుకలు
- పండుగ వాతావరణంలో జాతీయ జెండాల ఆవిష్కరణ
- ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు, అవార్డులు
- స్వాతంత్య్ర సమరయోధుల స్మరణ

గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వాతంత్య్ర సమర యోధులను స్మరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులు, ఉద్యోగులకు అవార్డులను, ప్రశంసాపత్రాలను అందజేశారు.



కైకలూరు పంచాయతీ కార్యాలయం వద్ద పంద్రాగస్టు వేడుకలో ఎమ్మెల్యే డీఎన్నార్



ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసే కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ



పామర్రు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కైలే, తదితరులు



జుఝువరంలో 50 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

గుడివాడ టౌన్: పురపాలక సంఘ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో దివంగత ప్రధానోపాధ్యాయిని అడుసుమిల్లి రజినీకుమారి చేసిన సేవలు అభినందనీయం అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. స్థానిక ఏకేటీపీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు మంగళవారం నగదు పురస్కారం అందజేశారు. రజినీకుమారి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు దుగ్గిరాల శివచంద్ సహకారంతో ప్రథమ స్థానం సాధించిన ఎస్.లక్ష్మీప్రసన్నకు రూ.10 వేలు, ద్వితీయ సాధించిన షేక్ షబానాకు రూ.8 వేలు, తృతీయ స్థానం సాధించిన సుమయరూహికి రూ.7 వేలు నగదు పురస్కారాలు అందజేశారు. దీనితోపాటు పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన నిధిపై వచ్చిన వడ్డీని వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు అందజేశారు. రంగా అండ్ కో బుక్ షాప్ వారు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి వెండిగ్లాసు బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ అల్లం సూర్యప్రభ, వైఎస్సార్ సీపీ నాయకులు అల్లం రామ్మోహనరావు, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఎంపీపీ గద్దే పుష్పరాణి జాతీయ జెండాను ఎగురవేసి, మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎంపీడీవో వెంకటరమణ, మండలస్థాయి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గుడివాడ పోలీస్ సబ్ డివిజన్‌కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకలను నిర్వహించారు. డీఎస్పీ పి.శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.ఆంజనేయులు, వన్, టూటౌన్ పోలీస్ స్టేషన్‌ల వద్ద సీఐలు గోవిందరాజులు, బి.తులసీధర్‌లు, ట్రాఫిక్ ఎస్‌ఐ కార్యాలయం వద్ద ఎస్‌ఐ ప్రసాద్, వెలుగు కార్యాలయం వద్ద వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డీటీ సుందరరావు, గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ ఎల్‌ఎస్‌ఆర్ మూర్తి, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి, ఏవో బి.అనంతలక్ష్మిలు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో విజయఫ్లారెన్స్, మోటూరు పీహెచ్‌సీ వద్ద డాక్టర్ సతీష్‌కుమార్, మండల పశు సంవర్థక శాఖ కార్యాలయం వద్ద పశు వైద్యుడు డాక్టర్ వేణు జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, రైతుభరోసా కేంద్రాల వద్ద వ్యవసాయశాఖ సిబ్బంది స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

పెదపారుపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మిలు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎంపీటీసీలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.నాగభూషణం జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ పల్లా నాగకల్యాణి జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పెదపారుపూడి, వానపాముల పీఏసీఎస్ బ్యాంక్ వద్ద చైర్‌పర్సన్‌లు తుమ్మలకోటేశ్వరరావు, పల్లా అరవింద్ జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని జమిదింటకుర్రు, వానపాముల పంచాయతీ వద్ద సర్పంచ్‌లు పుణుకొల్లు శివరామప్రసాద్, పాతూరి రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు.

తోట్లవల్లూరు: స్థానిక జెడ్పీ పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ జరిగింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన హన్సికకు రూ.20 వేలు, నబీకి రూ.15 వేలు, గిరిధర్‌కు రూ.10 వేల నగదు బహుమతులను దాత ఓరుగంటి సుబ్బారావు, దుర్గ దంపతులు అందజేశారు. స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం ఫణి రాజమోహన్, పొట్లూరి రాజమోహన్ సంస్థల ప్రతినిధి నాగేశ్వరరావు, ఓరుగంటి ట్రస్టు ప్రతినిధి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలో స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుసుమకుమారి, తోట్ల వల్లూరు, వల్లూరుపాలెం, పెనమకూరు, దేవరపల్లి జెడ్పీ పాఠశాలల్లో జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్ రెడ్డి, తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం, పీహెచ్‌సీ, వెలుగు కార్యాలయం, మండల పరిషత్ ఆదర్శ పాఠశాల, ఉర్దూ పాఠశాల వద్ద సర్పంచ్ పెనుమత్స రాధిక, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, సర్పంచ్‌లు పీవీ నరశింహాశర్మ, శీలం రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పుష్పనాథం, తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరిపారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సత్యన్నారాయణ, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ గణేషరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష, గంజాల సీతారామయ్య, ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తాడంకి, కపిలేశ్వరపురం, పమిడిముక్కల, అగినపర్రు, మేడూరు, చోరగుడి, ఐనపూరు, హనుమంతపురం ఉన్నత పాఠశాలల్లో జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, యేనుగ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

పామర్రు: స్వాతంత్య్ర ఫలాలను అన్ని వర్గాలకు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, బాపూజీ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఎంపీపీ డీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ టీ శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, కాకుళ్ల రాజ్యలక్ష్మి, అస్మతుల్లా, వెంకటేశ్వరరావు, దాసి మల్లిఖార్జునరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పామర్రు సచివాలయం-1లో గ్రామ సర్పంచ్ కె.కస్తూరి ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేశారు. ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. డీటీ మల్లికార్జునరావు, ఎన్నికల డీటీ జగన్ మోహన్‌రావు, వీఆర్వోలు, వీఆర్యేలు సిబ్బంది పాల్గొన్నారు. జమీగొల్వేపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ కనుమూరి ధనలక్ష్మి, మాజీ చైర్మన్ వి.సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభనేని బుల్లిబాబు జెండాను ఎగురవేశారు. ఎస్‌ప్రసాద్, పీ శ్రీను, కె.రాంప్రసాద్, పీఏసీఎస్ కార్యదర్శి శ్రీలక్ష్మి, పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు అస్మతుల్లా, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉరుటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ ముప్పిడి శ్రీనవత ఆధ్వర్యంలో ఎంపీయూపీ పాఠశాలలో జెండా వందనం చేశారు. ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, స్థానికులు ముప్పిడి సురేష్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, కిరణ్, ప్రభాకర్, నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ఎస్ దేవమణి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేశారు. జుఝువరం గ్రామంలోని ఉషోదయ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఎండీ రఫీ ఆధ్వర్యంలో సుమారు 50 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ప్రదర్శించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నపాల సేకరణకేంద్రంలో కేంద్రం అధ్యక్షుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా వందనం చేశారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ కైలే రమేష్‌బాబు, పీఏసీఎస్ ఆరేపల్లి శ్రీహరి డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషాదేవి, మనోహర్ పాల్గొన్నారు. కొమరవోలు పీఏసీఎస్‌లో అధ్యక్షుడు ఎస్.రామచంద్రరావు జాతీయజెండా ఎగురవేశారు. సచివాలయ ఉద్యోగులు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగం చిరస్మరణీయం
–ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు/మండవల్లి/ముదినేపల్లి రూరల్: బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి భరతావనికి ఊపిరిలూదిన సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పలు కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొన్నారు. కైకలూరు మండలంలో ఏఎంసీ, మండల పరిషత్, కైకలూరు గ్రామ పంచాయతీ, గాంధీ బొమ్మ, జాగృతి స్కూల్, వేమవరప్పాడు సచివాలయం, కలిదిండి మండలంలో కోరుకొల్లు, కలిదిండి పీహెచ్‌సీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద నగదు రహిత సేవలను ప్రారంభించారు. కలిదిండి పీహెచ్‌సీలలో నూతన వైద్య సేవలను ప్రారంభించారు. నాయకులు అధికారుల పాల్గొన్నారు. లోకుమూడి గరువు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు దూలం శ్యామ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు.

జెండా వందనం చేసిన జడ్జి..

కైకలూరు బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కాకినాడ కోర్టు జడ్జి మోరు లక్ష్మీప్రసన్న హాజరయ్యారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఎంవీవీ సత్యనారాయణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. సబ్‌జైలులో సూపరింటెండెంటు బొత్స అప్పారావు జెండా ఆవిష్కరణ చేశారు. కై కలూరు, కోరుకొల్లు గ్రంథాలయాల్లో జరిగిన వేడుకల్లో కోరుకొల్లు సర్పంచ్ బట్టు లీలాకనకదుర్గా, సాహితీవేత్త చింతపల్లి నారాయణ పాల్గొన్నారు. కైకలూరు రైల్వేస్టేషన్ సమీపంలో మన్నా మినిస్ట్రీస్ దైవజనులు రెవరెండ్ జాఝువాజ్యోతి ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. కైకలూరు సబ్ పోస్టాఫీసులో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టు కె.సురేష్ జెండా ఆవిష్కరించారు. కైకలూరు పెద్ద మసీదు, ఇస్లాంపేటలో మదరసా విద్యార్థులతో కలసి ముస్లిఎగురవేశారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఆనంద్, రైతు బజారులో ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, కలిదిండి సుగుణ కాలేజీలో కారి రాజామణి జెండా ఆవిష్కరణ చేశారు.

మండవల్లి మండలంలో...

గాంధీజీ ఆశయ స్ఫూర్తితో ప్రజలు మెలగాలని ఎంపీపీ పెద్దిప్రసాద్ అన్నారు. మండవల్లి శ్రీ గాంధీసేవాశ్రమంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఎండోమెంట్స్ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాయంలో ఎంపీపీ, శ్రీరామదుర్గాప్రసాద్, ఎంపీడీఓ సీకె వెంకటరమణ నేతృత్వంలో, గ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి షేక్ పర్వీన ఆధ్వర్యంలో, ఉనికిలి పంచాయతీ కార్యాలయం వద్ద, కానుకొల్లులో సర్పంచ్ ఎస్.థామస్, అప్పాపురంలో సర్పంచ్ బుర్ల భోగేశ్వరరావు, ఇండియన్ బ్యాంక్ వద్ద మేనేజర్ బి.దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి ఎల్ఎస్ భాస్కరరావు వేడుకలు నిర్వహించారు. గాంధీ సేవాశ్రమంలో సర్పంచ్ మెండా ఝాన్సి జెండా ఆవిష్కరించారు.

ముదినేపల్లి మండలంలో..

ముదినేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ మల్లేశ్వరి, ఎంఈఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు.

సమరయోధులే మనకు రోల్‌మోడల్
ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కైకలూరు: స్వాతంత్య్ర దినోత్సవాల్లో భాగంగా ఆటపాక ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం వద్ద పంద్రాగస్టు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ నివాసంలో పనులు చేసే మేరీతో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ జెండాను ఆవిష్కరింపజేశారు. నా తండ్రి బ్రహ్మయ్యను వలంటీరీ రిటైర్మెంట్ తీసుకోమన్నా మాతృభూమిపై ఇష్టంతో 22 సంవత్సరాలు దేశ సేవ చేశారన్నారు. మా స్వగ్రామం పెద కొట్బాడలో జరిగిన వేడుకల్లో సైనిక సేవలు అందించినందుకు మా తండ్రి జ్ఞాపకార్థం ప్రశాంసపత్రం అందికోవడం గర్వంగా ఉందన్నారు. కొట్బాడ సర్పంచ్ కొల్లాటి పద్మావతి, నాయకులు సైదు రాంబాబు, నంగెడ్డ శివ, మోరు నాగరాజు, సైదు కామేష్, వడుపు నాగరాజు, కొల్లాటి శ్రీను, మైలా నరసింహస్వామి పాల్గొన్నారు .

తోట్లవల్లూరు: రొయ్యూరు ఎంపీయూపీ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ నిమ్మగడ్డ ప్రభుదాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆటల పోటీల్లో విజేతలకు సర్పంచ్‌బహుమతులను అందజేశారు. మోర్ల రామచంద్రరావు, ఉప సర్పంచ్ లుక్కా నాగభూషణం, హెచ్‌ఎం ఏలియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొవ్వ: మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొవ్వ న్యాయస్థానంలో న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్ జెండా ఆవిష్కరించగా..పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ డీ సందీప్, మొవ్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవిలే జెండాలను ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు ముమ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో సుధాప్రవీణ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సర్వత్రా స్వేచ్ఛా వేడుక



గుడివాడ కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం



ఆర్డీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆర్డీవో పద్మావతి

గుడివాడ టౌన్ : పట్టణంలో స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.

–స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు ప్రాంగణంలో 11వ ఆదనపు జిల్లా జడ్జి జి సుబ్రహ్మణ్యం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎ. పూర్ణిమ, జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి, మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. శ్రీనివాసరావు, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

- స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పి. పద్మావతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీటీ బాలాజీ, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.
- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యాలయ ఉద్యోగులు, ఆర్పీలు, ఏఎస్ఎంలు, మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.
- బస్టాండ్ వద్ద గల ది గుడివాడ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి) జాతీయ జెండా ఎగురవేశారు.
- ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు పాలేటి చంటి, కార్యదర్శి పి.ఆనంద్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.
- పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- స్థానిక కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.
- ఏఎన్ఆర్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్, బీఈడీ, డీఈడీ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పాల్గొన్నారు.
- స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- ఎన్జీఓస్ హోమ్‌లో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్ భాషా, జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్వతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. పలువురు ఎన్జీఓ నాయకులు పాల్గొన్నారు.
- సీపీఎం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, బీవీ శ్రీనివాస్, లక్ష్మణరావు, అరుణ, రజిని తదితరులు పాల్గొన్నారు.
- వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు, డైరెక్టర్ బి. కల్యాణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- కేకేఆర్ గౌతమ్స్ పాఠశాలలో వేడుకల్లో స్కూల్ డైరెక్టర్లు కె.అవినాష్, శ్రీతేజలు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్స్ సత్యారామ్, కె.జ్యోతి, జబ్రీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- స్థానిక రాజేంద్రనగర్ లోని విశ్వ భారతి పాఠశాలలో విశ్వభారతి అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- వాసవిచౌక్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు జరిపారు. సంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

–స్థానిక రైల్వేస్టేషన్ వద్దగల ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె. కిరణ్‌కుమార్, కార్యదర్శి రంగారావు, కోశాధికారి రామారావు ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని అన్ని వార్డు సచివాలయాల్లో, మున్సిపల్ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, పలు స్వచ్ఛంద సేవా సంస్థలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక త్రివేణి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.
- నందివాడ మండలంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగానిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శిలు జాతీయ జెండాలు ఎగురవేసి స్వాతంత్య్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు.
- తహసీల్దార్ కార్యాలయంలో నందివాడ తహసీల్దార్ వి.భవన్నారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్‌ఐ గణేష్, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
- మండల పరిషత్ కార్యాలయంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పూడి సుధాకరరావు, కె.జయరాజు, పార్టీ నాయకులు కందుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.
- నందివాడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నందివాడ సర్పంచ్ సర్రెళ్ల రత్నకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ముళ్లపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం



ముళ్లపూడిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


పమిడిముక్కల: అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చి, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని ముళ్లపూడి గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందజేశారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ యేనుగ వెంకటరమణ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సర్పంచ్ పక్కాల అంజిబాబు, మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

కైకలూరు: ముదినేపల్లి మండలం నారాయణపురంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తి నుంచి 30 క్వార్టర్ మద్యం బాటిళ్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఈబీ సీఐ ఎస్.రాంబాబు చెప్పారు. సత్తినేని చిరంజీవిరావు (67) నుంచి ఈ సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో గంజాయి, అక్రమ మద్యం, కోడిపందేలు, పేకాట జూదాల సమాచారం తెలిసినవారు 14500 టోల్ ఫ్రీ నంబర్, సెల్ నంబరు 94409 02448లో తెలియజేయాలని కోరారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ జైనులాబ్దిన్ పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణానికి సీఎం జగన్ కృషి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా
- తాడంకి హైస్కూల్‌లో నా మట్టి–నా దేశం కార్యక్రమం



తాడంకిలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి ఆర్కే రోజా, కలెక్టర్ రాజాబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, ఎమ్మెల్యే కైలే

పమిడిముక్కల(పామర్రు): గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, అంబేడ్కర్ ఆశించిన సమసమాజ స్థాపనకు సీఎం జగన్ పాటుపడుతున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా అన్నారు. మండలంలోని తాడంకి హైస్కూల్‌లో జరిగిన నామట్టి–నా దేశం, నా భూమి–నా దేశం నేల తల్లికి వందనం కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ నామట్టి, నాదేశం కార్యక్రమం విజయవంతమైందన్నారు. సీఎం చెప్పిన విధంగా స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన భూమి భావి తరాలకు అందించాలన్నారు. 2047కు అభివృద్ధి చెందిన దేశాల్లో భారత్ ఉండేలా చూడాలన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పామర్రు నియోజకవర్గానికి చెందిన వారు కావడం సంతోషకరమ్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని అభినందించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ మహనీయుల త్యాగాలఫలితంగా స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. తాడంకి హైస్కూల్‌కు ఎంతో చరిత్ర ఉందని, కబడ్డీలో రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం మట్టితో పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. మాజీ సైనికుడు లక్ష్మణబాబును మంత్రి, ఎమ్మెల్యే సత్కరించారు. డ్వామా పీడీ సూర్యనారాయణ, డీఈఓ తాహెరా సుల్తానా, ఆర్డీఓ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్‌లు జంపాన ధనలక్ష్మి, నందమూడి వీరమ్మ, ఎంపీటీసీలు కూచిపూడి శ్రీలక్ష్మి, మేరుగ లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, హెచ్‌ఎం ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం..

పమిడిముక్కల: మంత్రి ఆర్కే రోజాకు మండలంలోని తాడంకి గ్రామంలో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ బాండ్‌తో సభావేదిక వద్దకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో అతిథులు అందరూ అమర వీరుల శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మొక్కలు నాటారు. మంత్రి రోజా జాతీయ పతాకాన్ని చేతబూని విద్యార్థులను ఉత్సాహపరిచారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.